చెరువులు, కుంటలను పరిరక్షిస్తాం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 : ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఎంతో సదుద్దేశంతో నిర్మించిన చెరువులు, కుంటలు క్రమంగా ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. కొంతమంది స్వార్థంకోసం చెరువు, కుంటలను కూడా ఆక్రమించి విక్రయించారని, దీంతో చెరువులు, కుంటలు మాయమైపోతున్నాయన్నారు. వాటిని పరిరక్షించి మత్స్య కార్మికులకు బాసటగా నిలువాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. చెరువులు, కుంటల్లో ఇండ్లు నిర్మించుకుని ఉన్నవారిలో కూల్చివేతల వలన అర్హులకు అన్యాయం జరిగినట్లయితే ప్రభుత్వమే వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర మత్స్యకార సొసైటీ చైర్మన్ సాయి, మత్స్యకార సొసైటీ కార్యదర్శి జ్ఞానేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, వైస్‌చైర్మన్ మంగ, మత్స్యకార సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ, జిల్లా అధ్యక్షుడు శంకర్, మత్స్యకార సొసైటీ నాయకులు బాలకృష్ణ, పద్మ, సిద్దేశ్వర్, మాజీ ఎంపీపీ జయమ్మ, ముదిరాజ్ సంఘం నాయకులు జంగయ్యముదిరాజ్, భిక్షపతి, సీతయ్య, విజయ్‌కుమార్, వెంకన్న, కొండల్, మల్లేశ్, జంగయ్య, నర్సింహ, రవి, రామచంద్రయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మంచాల, సెప్టెంబర్ 25 : భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గురువుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గురువులను ఉద్దేశించి మాటాడారు. విద్యా రంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, ఇన్‌చార్జి ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 25: చేవెళ్ల మండల కేంద్రంలోని ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసై, సమాన అర్హత కలిగిన అభ్యర్థులు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 99086 40914ను సంప్రదించాలని సూచించారు.

వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: చల్లంపల్లిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కప్పాడులో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, తదితరులు

కడ్తాల్, సెప్టెంబర్ 25: రైతులు వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో మాదాగారి శేఖర్ వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ-భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధన సంస్థ, వాల్యూ ఆయిల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు చేసి అధిక లాభాలు పొందాలని తెలిపారు. ఇతర పంటలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని.. మార్కెట్‌లో ఆయిల్‌పామ్ నూనెకు డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ పంటకు తెగుళ్లు, చీడ పురుగులు, కోతుల బెడద ఉండదన్నారు. మొక్కలు నాటిన తర్వాత 4 సంవత్సరాల నుంచి కాపు మొదలై, 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో పాటు ఆదాయం పెరుగుతుందని వివరించారు. కాపు వచ్చే వరకు మొదటి మూడు సంవత్సరాల్లో ఆదాయం కోసం మొక్కల మధ్యలో పత్తి, మొక్కజొన్న, మిరప, పెసర పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. కాపు వచ్చిన తర్వాత సంబంధిత కంపెనీ వారే వచ్చి పంటను కొనుగోలు చేస్తారని అన్నారు. ఆయిల్ పామ్ సాగు, ఎరువుల కోసం ఒక ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగేండ్లకు రూ.16,800 రైతులకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లోని 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం, డ్రిప్ ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, ఓసీ, బీసీ రైతులకు 80-90 శాతం సబ్సిడీ ఉంటుందని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులు అధికంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు కడ్తాల్-పడకల్ గేట్ వరకు చేపట్టిన బీటీ డబుల్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం చల్లంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి సురేశ్, ఏడీ హెచ్ కిషన్‌రావు, ఏడీఏ ఆదిలక్ష్మి, మండల ఉద్యాన వన శాఖ అధికారి సౌమ్య, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, వాల్యూ ఆయిల్ కంపెనీ ఎండీ రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్లు వెంకటేశ్, శ్రీనివాస్, ఏవో శ్రీలత, ఏఈవో అనూష, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, బిచ్చానాయక్, మల్లేశ్‌యాదవ్, హన్మానాయక్, రాములుగౌడ్, సురేందర్‌రెడ్డి, పర్వతాలు, తిరుపతిరెడ్డి, గణేశ్‌గౌడ్, నరేందర్, శివ, రమేశ్, అశోక్, నరేశ్, రాజేందర్‌గౌడ్, విఠలయ్య, మహేందర్‌రెడ్డి, బాలరాజు, భీష్మాచారి, హీరాసింగ్, జవహర్‌లాల్, తులసీరాం, ఇమ్రాన్, రామకృష్ణ, గోపి, మహేశ్, రాములు, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు హిమకుమార్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఆయిల్‌పామ్ మొక్కల సాగుపై దృష్టి సారించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ రెవెన్యూలో శ్రీ కృష్ణ దేవాలయం ఆవరణలో తాళ్ల శ్రీనివాస్ వ్యవసాయక్షేత్రంలో రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణ దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ...ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు మూడు, నాలుగు పంటలు సాగు చేయడం ద్వారా ఎన్నో లాభాలు వస్తాయన్నారు. రైతులు ఆర్థికంగా నిలబడాలంటే ఒకే వ్యవసాయ క్షేత్రంలో మూడు, నాలుగు రకాల పంటలు సాగు చేయాలని సూచించారు. తద్వారా ఒక పంట ద్వారా నష్టం వాటిల్లినా, ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా వస్తుందన్నారు. ఉద్యానశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటల సాగులో రైతులు మంచి దిగుబడులు సాధించాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ సురేశ్‌బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, ఉద్యానశాఖ అధికారి కీర్తన, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే ఆయిల్‌పామ్ సాగుపై మక్కువ పెంచుకోవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు తిరుమల్‌రెడ్డి వ్యవసాయక్షేత్రంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీలను అందిపుచ్చుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో రైతులు ఆయిల్‌పామ్ సాగుచేసుకునేందు కోసం ఉద్యానవన, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు, ఆయిల్‌పామ్ సీఈవో రామ్మోహన్, వ్యవసాయశాఖ ఏడీఏ సుజాత, ఉద్యానవన శాఖ అధికారి నవీనా, ఏఈవో విద్యాధరి, ఏఈవో శ్రవణ్‌కుమార్, సుజన, సెరికల్చర్ ఏడీఏ ముత్యాలు, ఉప్పరిగూడ సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ మహిపాల్, తుర్కగూడ మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు అధికారు, ఆయాపార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శుభ్రతతోనే వ్యాధులు దూరం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నాయకులతో కలిసి కలుపు మొక్కలను తొలగిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 25: షాద్‌నగర్ స్వచ్ఛతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని కలుపు మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు వ్యాపించవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, మోహన్, ముబారక్‌అలీఖాన్, శ్రీను, రవి పాల్గొన్నారు.

అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్ అగ్నిమాపక కేంద్రంలో నూతన అగ్నిమాపక వాహనాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎక్కడైనా అనుకోకుండా సంభవించే అగ్నిప్రమాదాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది ఎప్పుడూ ముందుంటారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను అగ్నిమాపక సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్‌ఓ శ్రావణ్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్, సిబ్బంది గోపినాథ్, రామకృష్ణ, శామప్ప, అరుణ్, ఫేరోజ్, ఆనంద్, ఉదయ్, దామోదర్, మన్యం పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

షాద్‌నగర్‌టౌన్ : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో కలిసి పాల్గొని మాట్లాడారు. కళాశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయరాదని సూచించారు. విద్యార్థులు స్వచ్ఛదంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. అనంతరం విద్యార్థులు, మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఫార్మాసిస్టు ఉదయ్‌కుమార్, ఏఎన్ఎంలు మంజుల, ఆశలు పుష్ప, షకీలా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

చేవెళ్ల రూరల్ : పారిశుధ్య, మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య, మున్సిపల్ కార్మికులకు వైద్యం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 140 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి శుభ్రతకు సంబంధించిన సేవలందిస్తున్న కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యంపై పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయల క్ష్మీప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థుల ప్రతిజ్ఞ

పెద్దఅంబర్‌పేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెవుల హరిశంకర్ ముదిరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు సర్వేలో పాల్గొన్న ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణయ్య

ఇంటింటికీ ఓటరు సర్వే

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 25 : చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో బుధవారం ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమానికి చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణయ్య హాజరై ఓటర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఓటర్ల ముసాయిదా జాబితా తయారీ కోసం సహకరించాలని, నెల 29వ తేదీన ఫైనల్ ఓటరు జాబితాను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, అధికారులు, సిబ్బంది పాలల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 25 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇబ్రహీంపట్నం కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన 19సంవత్సరాల నిండిన మహిళలందరూ అర్హులని తెలిపారు. అర్హత పత్రాలతో పాటు ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫొటోలు తీసుకుని ఉద్యోగమేళాకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన వారికి జిల్లాలోని కొంగరకలాన్ పరిధిలోగల ప్రముఖ కంపెనీల్లో పని చేయటానికి ఉద్యోగ అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

నందిగామ, సెప్టెంబర్25: విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందిన ఘటన నందిగామ మండల కేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన అబ్దుల్ షాకీర్(40) నందిగామలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్‌పై వెల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కిందపడ్డాడు. చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తుండగా మార్గంమధ్యంలో మృతి చెందాడు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందిగామ సీఐ ప్రసాద్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలి

డీసీవో సుధాకర్‌ను సన్మానిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, సెప్టెంబర్ 25 : ఆమనగల్లు పీఏసీఎస్ పరిధిలోని రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, కేంద్రాలను పెంచాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నూతన డీసీవో సుధాకర్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో వెంకటేశ్‌గుప్తా కలిసి సన్మానించారు. అనంతరం డీసీవోతో పలు విషయాలను చర్చించినట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్కువగా ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లోని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయలేకపోతున్నామని తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. డీసీవోను కలిసిన వారిలో పీఏసీఎస్ సీఈవో దేవేందర్, సిబ్బంది పద్మాకర్‌రెడ్డి ఉన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చేవెళ్ల టౌన్: పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కలిస్తున్న డీపీఎం

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 25: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డీపీఎం స్వర్ణలత తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై బాలింతలు, గర్భిణీలు, కిశోరబాలికలకు వివరించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎస్‌బీఐ మేనేజర్ సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్వేత, ఏపీఎం శోభారాణి, గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

షాబాద్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల డివిజన్ ఐసీడీఎస్ సీడీపీవో హెఫెజిబా సూచించారు. బుధవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. అదే విధంగా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సృజనవాణి, రమాదేవి, పారిజాతం, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా పాండు

బాధ్యతలు స్వీకరిస్తున్న పాండు

ఆమనగల్లు, సెప్టెంబర్ 25 : ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పగిడిపాల పాండును మండల విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ విద్యాశాఖ కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా బుధవారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారిగా పగిడిపాల పాండు బాధ్యతలు తీసుకున్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థిని ఎంపిక

భావన

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 25: పెద్దఅంబర్‌పేటలోని రాజశ్రీ విద్యామందిర్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న పిట్టల భావన జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో హౌసింగ్ బోర్డు ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన 34వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన భావన ప్రతిభచాటి జాతీయస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికయింది. ఈ నెల 28 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఝార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో భావన పాల్గొంటుందని కోచ్ నీలేష్ తెలిపారు. ఈ సందర్భంగా భావనను రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు కె.మంజుల, జిల్లా కార్యదర్శి జయప్రకాశ్, కోశాధికారి మహేందర్, రాజశ్రీ విద్యామందిర్ ప్రతినిధులు సిద్దెంకి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 25 : శంకర్‌పల్లి మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ అన్నారు. బుధవారం సంబంధిత శాఖ అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలలకు మొదటి విడుతలో రూ.25 వేలు, రెండో విడుతలో రూ.50 వేలు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. పెండింగ్ పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి పాఠశాలలో శుభ్రత పాటించాలని, గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈ, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల పవిత్రతను కాపాడుకుందాం

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 25: శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూను జంతువుల కొవ్వుతో తయారు చేసి అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య, హిందూ వాహిని రాష్ట్ర నాయకుడు చెట్ల వెంకటేశ్ డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వును కలిపి అపవిత్రం చేయడాన్ని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి ముఖ్యకూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు భూపాల్‌చారి, ప్రభాకర్, రమేశ్, మహేశ్, రమేశ్, వంశీ, శ్రావణ్, సాయి, శ్రీకాంత్, విజయ్, శివశంకర్, శివ, మల్లేశ్, గజేందర్, వినయ్, ఋషి, శివ, శ్రీనాథ్, శివ గౌలికర్, సురేశ్, హరీశ్, పవన్, పాండు, రాజు, మధు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 : బస్టాప్‌లో బస్సు ఆపలేదని అడిగినందుకు దివ్యాంగుడు రవీందర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడిన ఇబ్రహీంపట్నం ఆర్టీసీ ప్రైవేటు బస్ డ్రైవర్‌పై కఠిన చర్